చిలకా! నువ్వెటు వెళ్ళావు?

– అల్లం రాజయ్య



సమయం సాయంత్రం... సూర్యుడు పడమట తాటిచెట్ల కొసల్లో మండుతూ ఆకాశం మీది మబ్బు తునకల్ని ఎర్రగా మెరిపిస్తున్నాడు... ఆ మబ్బు తునకలు బ్లూ–నైలాక్సు చీరమీది బహిష్టు మరకల్లా ఉన్నాయను కొంది ఆమె... (ఛీ అనుకొంది ఛీ... ఛీ... అనుకొంది... అలాగే వ[illegible]ఖం పెట్టింది కూడా) అలాంటి సమయంలో పల్లెటూరు ఎలా ఉంటుంది? ఎలా ఉందయా అంటే... గందరగోళంగా ఉంది... గడబిడగా ఉంది... కేకలతో, కేరింతలతో, భూతు పాటలతో, వింతగా సంతలాగుంది... గుంపులు గుంపులుగా స్త్రీ–పురుషులు వరిగడ్డి మోపులెత్తుకొని కొడవళ్ళు భుజాల మీదేసుకొని ఎగగట్టిన చీరలు, ధోవతులతో వీధుల వెంట నడుస్తున్నారు... ఏవేవో ముచ్చట్లు చెపుకుంటూ.. అందరికంటె వెనుకొస్తున్న ఇంక సమర్తకాని పిల్లొకతి ఏదో పాట పాడుతోంది గొంతెత్తి... వాళ్ళ వెనుక పశువులు మెడల్లోని గంటలనూపుతూ, దుమ్ము రేపుతూ చిటపట, పటచిట కాలిగిట్టలు శబ్దం చేస్తుండా, హడావిడిగా, ఊళ్లోకి చేరుతున్నాయి. వాటి వెనుక నార పేళ్ళలాంటి పోరగాళ్ళు వాటిని

అనంగరంగ భాషలో తిడుతూ... బరిమొలలతో కొందరు, గోచిగుడ్డలతో కొందరు పరుగెత్తుతున్నారు... వాళ్ళని ఆసక్తిగా కాసేపు చూసింది ఆమె (ఛ... ఛ... అనుకొంది తలవిదిలించుకొంది) గడ్డాలు పెరిగి, తొడల మాంసం చర్మము ముడతలు పడిపోయి ఎగగట్టిన గుడ్డముక్కలు గల ముసలి పశువుల కాపర్లు చుట్టలు తాగుతూ కొంచెం వెనక తట్టుగా నడుస్తున్నారు. (సరీగా బట్టలేనా కట్టుకోరు ముండాకొడుకులు... ఇంక బతికెందుకు... అనుకొంది ఆమె మనసులో)

అలా అనుకొంటున్న ఆమె ఎవరు? ఆవిడ వృత్తాంతమేమి? ఆమె పేరేమి? చదువరులు ముందు గ్రహింతురుగాక... ఆమె ఇప్పుడు చుట్టూ ఎత్తైన ప్రహరీ గోడల మూడంతస్థుల మేడమీద పైభాగంలో నిలబడి చుట్టూ చూస్తోంది... ఆమె అందరిని. అన్నిటిని చూస్తున్నదే కాని ఆమెనెవరు చూడడం లేదు. ఒకవేళ అలా చూసినా ఆమె సగభాగం మాత్రమే కనిపిస్తుంది–

సగం కనిపించినా? పూర్తి కన్పించినా? ఆమెను చూడగల ధీశాలురు, తీరిక గలవారు ఆ సమయంలో పల్లెటూర్లో ఉండడం జరుగదు. అలా జరిగినా వాళ్ల నాన్నగారు అందుకు ఒప్పుకోరు... ఆమె ఇప్పుడు చెట్ల మీద అరుస్తూ చేరుతున్న కాకులను ముఖం చిట్లించి చూస్తోంది, గోరువంకలను పెదిమలు వంకరగా పెట్టి చూస్తోంది... అమె మనసులో ఏవేవో ఆలోచనలు కాకుల్లాగా, అరుస్తూ ఎగురుతున్నాయి... గోరువంకల్లాగా గుసగుసలాడ్తున్నాయి... అల్లరి చేస్తున్నాయి... మాంచి ఈఊదురుగాలికి చెరువులోని నీళ్ళు ఉవ్వెత్తున లేసి కట్టకేసి ముఖం కొట్టుకొని పగిలి నలిగి జారి వెనక్కి దీనంగా వెళ్ళిపోతున్నట్లుగా ఆమె ఆలోచనలు... వెరీ వెరీ క్రిటికల్ స్ట్రగుల్ ఆమె మనసులో జరుగుతోంది... ఇది ఇదేనని ఆమెకు తెలియదు. ఏదో తపన– ఏదో ఆరాటం... బాధ, రోదన, రోత, అందరిమీద కసి... పగ... సెక్సు... ఇంకా ఎన్నో? ఎన్నెన్నో? భావాలు కలివిడిగా, అర్థం కాకుండా పరమ చెత్తగా, శ్వాస కూడ ఆడనంత దౌర్భాగ్యంగా తను ఉన్నాననుకొంది.. ఛ...ఛ వీటన్నిటికీ దూరంగా పరుగెత్తాలి... బంధాలు త్రెంచుకోవాలి... కోవాలి... ఓయస్సుగా వెళ్ళిపోవాలి... అమ్మో..." అనుకొంది ఆమె... అలా అనుకొని భయంతో గుండెల మీద చేతులేసుకొంది.

ఆమె నాన్నగారు సదరు ఊరికి దొరగారు... కావున వాళ్ళమ్మ ఆ ఊరికి దొరసాని (కాని వాళ్ళ నాన్నగారికున్న అధికారం అమ్మకు లేదు) బట్టతల, గద్దకండ్లు, దొడ్డుముక్కు, ముక్కుమీద నిక్కపొడిసిన మీసాలు, వాటికింద భూతులతో తప్ప మాటాడని నోరు, మోటుగా ఎవ్వడూ కొట్టాలని చూసే చేతులు, రోమాలు పెరిగిన ఛాతీ– మల్లెపువ్వు లాంటి తెల్లని ధోవతి, లాల్చీ గలవాడే సదరు దొర లేక ఆమె ఫాదరు. అలాంటివారు ఎప్పుడోచచ్చిన దుప్పికొమ్ముల క్రింద ఆరాము కుర్చీలో కూర్చుండి ఎవన్నో తిడుతున్నాడు పచ్చిగా... ఇల్లు ఇల్లంతా తిట్లతో అదిరిపోతోంది... అమ్మను అక్కను.. చెల్లెను, పెళ్ళాన్ని... అందరినీ కలిపి తిడుతున్నాడు. తిట్ల దుర్గంధము ఇంటినిండా వ్యాపించి– పరమ చండాలంగా తయారయ్యింది... అందుకే అటువేపు ఎవరు కూడ రావడానికి సాహసించడం లేదు.

దొరకెదురుగా చేతులు కట్టుకొని నిలబడి భయం భయంగా దొర ప్రతితిట్టూ నాభిలో గడ్డపార దిగుతున్నంత బాధగా, రోత కలిగినా కూడా అసహ్య పడకుండా, భయం ముఖం పెట్టి... చర్మమంతా ముడతలు పడి, దవడలు పీక్కపోయి మాసిన గడ్డం గల మనిషి చూస్తున్నాడు దొరను కాదు నేలను... అతని లోపల తెగింపు బయట దొర తిట్ల వర్షం... అవ్వను, అక్కను, ఆలిని, బిడ్డను తన సమస్త స్త్రీజాతితో మాటల్లో సంభోగం జరువుతున్నాడు. ఆ మాటలు పరదాలు చేధించుకొని మేడ లోపలికిపోతూనే ఉన్నాయి. ఇంట్లో గిరగిర తిరుగుతున్నాయి... దొర్సాని ముఖం అసహ్యంగా, అవమానంగా మాడిపోతోంది. మేడమీద ఆమె నాన్నగారి మాటలు వింటోంది... (ఛ... ఛ... వినకూడదు... వినకూడదు... చెవులు మూసుకున్నా... వినపడుతూనే ఉన్నాయి. వినకూడదు... వినవద్దు... ఇరువయేండ్ల నుంచి అలాగే అనుకొంటూ, అలాగే చెవులు మూసుకుంటూ– ఆమె వింటోంది).

"వాడి పెళ్ళాన్ని, అక్కను... ఏమి చేస్తాడు? (నీ చెవులు పడిపోను... చెముడురాను... ముండి వానికు... రండా వినకు... అనుకుంటోంది) బాపుకు బుద్ధుందా? (తనకుందా?) ఏమిటి చేస్తాడు? (ఛీ సిగ్గుకూడా లేదు)... నాకెందుకు ముదినష్టపు మాటలు... పని మనుషులు తిట్టుకుంటారు... ఛీ పాడుగా"

దొర ఇంకా అరుస్తున్నాడు... అరుపుల్లో తిట్లుకాక ఇంకా కొన్ని విషయాలున్నాయి. వాడు బాకున్నడట... ఆ బాకీ వాడు చేసింది కాదట– వాటి తండ్రి ముండాకొడుకు చేసిందట– వాండి తండ్రయినా చేయకపోవునట– ఎవడో వానికి చేతబడి చేసిండట– మంత్రగాడు గొర్రె కల్లు కావాలన్నడట– అయితెచ్చి యిచ్చిండట– అంతుజరం తగిలిందల్లా కాళ్ళు చేతులు పడిపోయినాయట– వాడు మంచంలో పడిపోయిండట– గోడు గోడున ఏడ్చిండట– కాళ్ళు రెక్కలుంటే చర్మము తీసి చెప్పులు కుట్టిచ్చేరకమట వాడు. ఇది ఏభయేండ్ల కిందటి మాటలు– అప్పుడే వీడు కొలువులకచ్చిండంట– అయినా యాభయి రూపాలప్పు తీర్చలేదట– వాడి కొడుకు అప్పు తీరుస్తనని ప్రతిజ్ఞ పట్టి ఆ దొరకే పాలేరున్నడట– అయినా అప్పు తీరలేదట– వాడేదో చేసిండట– దొంగని దొర చితగ్గొ

పిక్చరు తియ్యకుండా స్టోరీ ఏమిటండీ! మీరూ మరీ విట్టిగా మాటాడుతారు!

—విక్రమార్కుడి మార్కు సింహాసనం

భగవంతుని సృష్టిలోనే తేడాలున్నాయి. పొట్టి పొడుగు, లావు సన్నం, ఆడ మొగ – అందాక ఎందుకు-

భగవంతుళ్ళలోనే అంతస్తులున్నాయి. పెద్ద కొండ మీద కెళ్తే పదిరూపాయలేస్తారు. చిన్న కొండమీద కెళ్తే పది పైసలేస్తారు.

—అందాలరాముడు

అప్పారావు (రాజ్‌బాబు) (పెసరట్ల కొట్టు సావాలమ్మతో) : సావాలమ్మ తల్లీ—
అప్పిస్తావా? అరువిస్తావా?

సావా (సూర్యకాంతమ్మ): అరువు సచ్చినా ఇవ్వను.

అప్పా: సరే! ఓ రూపాయి అర్జంటుగా అప్పివ్వు.

సావా: అలాగన్నావు బావుంది-యిండ.

—అందాలరాముడు

ట్టిండట- వాడూ కొడుకును అలా స్పృహలేకుండ కొట్టినందుకు ఏదో అన్నడట- అలా అనకూడదట అన్నందుకు వాడు తన్నులు తిన్నడట- అయిన కొడుకును పాలేరుంచనని వెళ్ళిపోయిండట- కొడుకు అయ్య మాటమీద పని బందుచేసిందదట- అలా చేయకూడదట చేసినవాడు ఇంకెవరికో పాలేరున్నడట- అలా ఉంచుకున్నవాడు దొరకు ఆగేనిస్టట- కమ్యూనిస్టుకు దొరకు అసలే పడదట- పైగా మ్యూనిస్టోనికి భూములు కూడా ఉన్నాయట- అవి వాడు సంపాయించలేదట- దొరక భూములన్నీ కష్టార్జితమట అలా ఎట్లా వానికి పాలేరుంచిండో చూసిండట- తోలొలిచి చెప్పలు కుట్టిఇత్తనన్నడట- పర్వాలేదని వాడు ఇంకా కమ్యూనిస్టోని పనిలకే పోతున్నడట- తోలు ఒలిపించిండట.

"భాగ్గట్టకుంట సావుసీద ఉచర్ లేకుంటెల్లిపోయినవ్- బంచత్ నీ అవ్వ మింఢదు భాగ్గద్దడనుకున్నవా? లంజకొడుకా? నువ్వెందుకురా- నీ తల్లి!, కాళ్ళు సేతులు ఊగులాడ్తన్నయ్- నాగలి పొంటనరుసోక్కల సాలుగుదు సాలుగుతున్నవ్- పోరోన్ని ఆ కమినిట్టోనింటికి దోలినవ్- అదు మంచిగ పెద్దడనుకున్నావేమో... నువ్వు నాకద్దు... అద్దంటే అద్దు- ఇన్నావురా? ఆ లంజెకొడుకును నాదగ్గెరుంచు... ఇన్నావురా? నువ్వు పెండ్లాన్ని పెద్దమాదిగిఓనితోనిడెం... తిరుగు... లేప్పోతే కమునిట్టోనికో- డెక్కలో నికో- పాయఖానా లెత్తిపోయి- నీ అవ్వ మిండెకాని కాన్నే పాలెరుందు? ఇన్నావురా? అది సాతకాకపోతే ఉరిపెట్టుకసావు- అట్లా కాదంటివా? ఓరి లంజకొడుకా ఇంటున్నావురా నీ పోరిని తోలియ్యి... సమ్ఝ కాలేదుర... మీ బిడ్డను..." దొర...

"సిగ్గన్న లేదు... వానిబిడ్డ నాకంటె చిన్నది కాబోలు, అది కావాలట ఎంత పచ్చిగ మాట్లాడ్తుందు... ఛీ... ఛీ... వినేవాడు మనిషి కాదు- వాడు బ్రతికున్నాడా? చెవులు వినపడాయా?" ఆమె ముఖం అష్టవంకరలు తిరిగిపోతోంది. రెండుచంకల్లో అరచేతులుంచుకొని నొక్కుకొన్నది. తరువాత కత్తెరగా మెడమీద చేతులేసుకొని. మెడమీది నుంచి ముఖాన్ని రుద్దుకొంది. జడను పీక్కొంది తర్వాత "పిచ్చి... పిచ్చిలాగే ఉంది" అనుకొని మెడ మీద అటుయిటూ తిరిగింది.

దొరోరి తిట్లు సాగుతూనే ఉన్నాయి. అవి ఎల్లప్పుడూ గాలిలో మ్రోగుతు ఉండాలె ఆ భూతులకు, ఆ అనాగరికపు మాటలకు జనం భయపడాలి కదా! (అలా కొంతమంది దొరలు అనుకుంటారు. కొంతమంది భయపడారు కూడా. కొంతమంది భయపడరు తిట్లకే కాదు. దొరలకు కూడా. దొరతనానికి కూడా...)

ఆమె మొండిగోడమీద నుండి క్రిందికి చూస్తోంది... వాళ్ళ నాన్నగారి ముఖం చూడాలని ఉంది. కాని అతను బంకుల్లో కూర్చున్నాడు.

శ్రీకృష్ణుడు-పూజారి మాధవయ్యతో
"మానవా! నీ కెంత అహంకారమయ్యా! నీకన్నా అందమైన రూపం లేదనేగా దేవుణ్ణి నీప్రతిరూపంగా తీర్చి దిద్దుకున్నావు!"
—బుద్ధిమంతుడు

JUPITER INN

KOHINOOR PLAZA, BENZ CIRCLE.
VIJAYAWADA - Ph : 478968

SPECIALISTS IN

CHAT

PAW BAJI | CUTLE RAGADA | CUT MIRCHI RAGADA
PANI POORI | SAMOSA RAGADA | CHOLA BHATODA
BHEL POORI | KACHORI RAGADA | and.etc famous

CHINESE

Veg-Egg-Ch.Noodless | FRIED RICE (Veg./ Ch) | Ch. Manchuria
American Ch. Chopsy | Ch. 65. | Veg. Manchuria
Vegetable Chopsy | Chil. Ch

TANDOORI

Rothi | Dalfry | Ch. Tikka
Non / Butter Non | Dal Mugalai | Ch. Kalmi Kabab
Tanduri Chicken | Ch. Adalk Panchi | Roomali Rothi

WE ACCEPT PARTY ORDERS

ONE HOUR DELIVERY

DEV-18.00
PC - 2.75
4x6 - 3.75
PHOTO EXPRESS

Konica Photo Express

ప్రసాద్ కలర్ లాబ్

స్టూడియో & వీడియో

29-36-33, మ్యూజియం రోడ్
విజయవాడ - 2, Phone : 433933

ఫిలిమ్స్, ఎన్‌లార్జ్‌మెంట్స్, లామినేషన్స్ లభించును

అవుట్‌డోర్ ఫోటోగ్రఫీ, వీడియో తీయబడును

డవలపింగ్ & ప్రింటింగ్‌పై ఆల్బం ఉచితం

పులిని చూస్తే పులీ ఎన్నడు బెదరదు
మేకవస్తే మేక ఎన్నడు అదరదు
మాయ రోగమదేమొ గాని
మనిషి మనిషికి కుదరదు
ఎందుకో తెలుసా తల్లీ!
ఉన్నదీ పోతుందన్న బెదురుతో
అనుకున్నదీ రాదేమోనన్న అదురుతో...

—అందాలరాముడు

వాడు... దవడలు చప్పబడిపోయినావాడు... మాసిన గుడ్డలోడు... పాలేరోడు. అందునా మాదిగోడు... నేల చూపులు చూస్తున్నవాడు మెడ ఎత్తిండు... బాప్‌రే వాని కళ్ళల్లో అగ్నిగోళాలు... దక్షిణపు దిక్కు తాళ్ళతోపు మీది దళారి సూర్యుని లాంటి మంట... కాని వాడు ఏడుస్తున్నాడు... ఎందుకేడుస్తున్నాడు... ఏడుపుతో పూడుకపోయిన గొంతులో ఏవేవో మెలికలు తిరుగుతున్న మాటలు– ఏమంటున్నాడు...?

"గొప్పోల్లు దొర– తెలిసినోల్లు దొర– గట్లనకుర్రి దొర– గులాపోల్లం దొర– మీ బాంచెగాల్లం దొర– మా నాయిన్న కాన్నుంచి నా కొడుకు దనుక మీ కొలువే గొలువద్దిమిద్దొర– మా అయ్యకాడ చూసింఢ్ర– నాకాడ చూసింఢ్ర– ఏన్జేసి తమరిచ్చినకాడ్కి తీస్కపోయి బతికినమ్– కలికాలం మొండికాలం మచ్చిందొర– దురుజెట్టకాల మచ్చిందొర– పేరుమునిగి పోయే కాలమొచ్చిందొర– ఏలుపోల్ల సంపతంటె ఏలెత్తి సూపె మానవుడు లేకుండే దొర– పిలిసి పిడికెడన్నం బెట్టింఢ్రుగని ధుత్తెరని ధూరంగొట్టలే గింతవరకైతే– సిన్నబఉద్ది పోరదు. ఏదో సేసిండాలె... గొడాగోదా? చెట్టామాకా? గడ్డసొంటిది కానకుంటె బుక్కందుకుంటది. మనిషి జల్మ– సరే నీ బాంచెన్‌దొర ఏదో అయిపోయిందయిపోయింది... కాన్దొర అంక సంధాలం అన్వనక్కను తిట్టి పోత్తంఢ్రు– నీ బాంచెన్ గసొంటి కాల మచ్చింది... యా అయ్య సావంగ సెప్పిండు "వారి కొడుకా! దొరోరి బాకీ యాభయున్నయి. అరి రుడంలబడి పోతున్న"నని మా అయ్య బతుకంతా గయాభయి తీర్సకుంటనే తీరిపోయింది... అనగూడదు బాంచెన్ ధరమదొరలు బాంచెన్– తాలు తవుకు గోలిసింఢ్రు బాంచెన్– ఇదని అదని పెట్టుబడి పటకేటా అల్లికల్లి సున్నకుసున్న జేసింఢ్రు– ఆ బాకీ తీరలే– పెరిగింది. పెరిగియాట గుడ్లు పెట్టింది. గుడ్లు పిల్లలై పోయినమ్– నన్ను బాక్కిందికి పాలేరుంచుకున్నరు. మెడకు బట్టేసి ఇండ్లకే ఇగ్గింఢ్రు– చేసి చేసి నా నరాలు, నెత్తురు నల్లబడిపోయినయ్– అయినా బాకీ పెరిగింది నీ బాంచెన్ దొర– ఇంకా చాలా పెరిగియన్– నా కొడుకు మీ కొలువులకే అచ్చిండు. ఇద్దరు చేసిన ఇత్తు ముట్టింది లేదు. వడ్డికట్టింది లేదు... ఏటా మేంకడుతూనే ఉంటం... నీ బాంచెన్ మీరే ఇంత ముట్టిందంటరు. సదువ సాత్తరమా? మల్లసూత్తే అమాసపున్నాల బజ్జిబాకీ పెరిగిపోతునే ఉంటది. అయిదేండ్లకింద అయిదు నూర్లన్నరు నీ బాంచెన్ పెనినేడు ఏందో అన్నరు... ఎయ్యి... ఎయ్యి బాంచెన్ ఎయ్యన్నరు... ఎయ్యి అంటెంత బాంచెన్? అయిదు నూర్లకంటే తక్కువా? ఎక్కువా? ఇక గదంత నాకుదెల్వది... ఏన్జేసుక బతికెటోల్లం... ఊకె కొల్వకుమ్మరియ్య... ఇగ నేను బాకీ గట్టనయ్య.. శెశాముగట్ట– శెశామంటె శేషాముగ్గ– నీ బాంచెన్ ఇక నా తరంగాదు... ఎన్నెండ్ల వట్టిగట్టిన్నో? కట్టిన్నో లేదో తమరికెరికే? గింత బొండిగలకు తాడేసి గీ సెర్మము అక్కెర కత్తదేం అమ్ముకోన్రి... పిల్ల పిల్ల తరాలు తిడుతంఢ్రు... నోటికచ్చినట్టు కడిగి పోత్తంఢ్రు.. ఇగ ఇక ఇంకొకమాటంటే... గిట్లనే దిడ్తే..." వాడి ఎముకల గూడు ఛాతీ ఎగిరెగిరి పడుతోంది. (క్రోధంలో వాడి పెదిమలు బిర్ర బిగుసుకపోయినయ్) అతనేమో అన్నాడు గట్టిగా.

ఆమె అదిరిపోయింది...

"ఏమన్నడాడు? దొరతనం గోదాట్లె కలుత్తదనా? దుట్టుతనం భూవిల కలుత్తదనా? మంచిమాట దక్కదనా! దొర్వాన్నో? మీ బిడ్డనో తిడ్తే మీరు ఊరుకుంటరా? అనా? ఏమన్నాడో? అయ్యో ఏమన్నాడో? అబ్బ ఎంతటి మాటన్నడో కదా? పిట్టల అల్లరిలో వినబడి చావలేదు! పిట్టలన్నిటినీ మంటలో ఏకంగా కాల్చాలే– లొల్లి ఒకటే లొల్లి... అదిగో వాడి దవడ పేలిపోయింది... నాన్న చెప్ప క్రింద పడిపోయింది... ఆనికెం దుకంత పొగరు... పాలేరు లంజకొడుక్కు అంత పొగరా? అంత తెగింపా? తన్ను నాన్న... తన్ను... వాడు గిలగిల తన్నుకునేటట్టు తన్ను– అయ్యో– కొట్టునాన్న కొట్టు– వాడు నెత్తురు కక్కి మళ్ళా మాట్లాడకుండ చచ్చేటట్టు కొట్టు... కొట్టు, తన్ను... తన్నుతూ కొట్టు... వాడు బయట పడ్డడంటె విషం.... వాడు విషం కక్కుతడు... మన పాలేరోల్లందరికాడ– నాట్లకాడ– కోతలకాడ వాడు అలాగే తిడుతడు. పాడుచేయ్... బొందబెట్టు (ఆమెలోని దొర రక్తం బుసలు కొడుతోంది... నిజానికి ఆమె కెందుకో ఏడుపు వస్తోంది) నాన్నకు బుద్దిలేదు... వాడికి భయం పోయింది... అయ్యయ్యో నాన్న వాడింక బయపడడు. నాన్నకు మతిపోయింది... అరుస్తున్నాడు... లంజ... దెం.... నోట్లో ఏం మాటలు... ఛ..ఛ.. నాన్న ఎందుకు తిడుతున్నాడు? వాన్నెందుకు తిట్టాలి? వాడు బాకెందుకున్నడు? బాకుంటె తిట్టాలా? కొట్టాలా... కొట్టాలి? ఎందుకు కొట్టాలి? ఎందుకో కొట్టాలి? నాన్నను కొట్టాలి... తన్నాలి?

ఎందుకు కొట్టాలి? వాన్ని తిడుతున్నాడు... (ఆమెకు ఎవరినైనా కొట్టాలని ఉంది... నాన్నకు– పాలేరోనికి భేదం పోతోంది)

పిట్టగోడను తన్నింది... కాలు నొచ్చింది...

"వాడు వెలిపోతున్నాడు. కనీసం వెనక్కు తిరిగి చూడకుండా వెలిపోతున్నాడు. ఎంతకావరం... ఒరేయ్ లం... (ఆడది ఇలాగేనా తిట్టేది అనుకుంది) వాని పుల్లల్లాంటి కాళ్ళు చిరిగిన గుడ్డముక్క నుండి కనిపిస్తున్న కాళ్ళు– పౌరుషంగా విలబొడుస్తూ వాడు వెలిపోతున్నాడు... వాని ఎముకలు కదిలిపోతున్నాయి. పైగా చేతులు కూడా ఊపుతున్నాడు. దుమ్ములో గిలగిల చావాల్సినవాడు ధీమాగా వెలిపోతున్నాడు. అగో వానికెదురుగా మంకరోడు వస్తున్నాడు. అమ్మయ్య వాడు వాని ఎముకలిరుస్తుడు... అరెరె... వాడన్నా వాన్ని తన్ని గుద్ది చంపకుండ విడిచి పెట్టిండు. అయ్యో నేను వాన్ని చూల్లేను.... వారీ మంకరోడా! నీ వంగిన మీసాలెత్తి మూత్రం పోస్తా నోట్లె– ఛ ఛ ఛ ఛీ ఛా ఛీ...ఛీ..ఛా...

ఆవుల్లో బర్రల్లో వాడు కలిసిపోతున్నాడు. అవ్వన్న వాన్ని తొక్కి చంపడం లేదు... అయ్యన్ని మా బలిసిన ఆవులు బర్లేకదా, వాటిని మాదుగుల్

క్లయంటు (మాడా) : గదిలో కెల్లి మాటాడుకుందాం రండి.

కంట్రాక్టరు (రావుగోపాల్రావు) : ఒద్దులెండి. గోడలకి సెవులుంటాయి. యవ్వారాలు మాట్టాడుకోడానికి ఇక్కడే సేప్పి.

—ముత్యాలముగ్గు

దివ– అన్నిటిని కోసేసి... ఛీ..ఛీ..వాడు వెళిపోతున్నాడు.

ఆమె ఆందోళనంగా పిడికిల్లు బిగించి పిట్టగోడ మీద గుద్దింది. నీర్సంగా అటు యిటూ తిరిగింది. తాళ్ళతోపులో సూర్యుడు సైనికుల గుంపులోకి వక్కలైటు ఖైదిలా మెరుస్తూ దిగిపోతున్నాడు. తూరుపున చీకటి తెరలు తెరలుగా క్రమ్ముకు వస్తోంది... పంటపొలాల మీద గడ్డిమోపులెత్తుకొని చీమల్లాగా మనుష్యులు. ఆమె బజారు నుంచి మొఖం త్రిప్పకొని దూరంగా పొలాలవేపు చూస్తుండి పోయింది.

దూరంగా ఎవడో వీణ మీటుతూ వరి కుప్పకాడ బుర్రకథ చెప్తున్నాడు. వాడి పెళ్ళాం బుర్రకొడుతూ వాడిడోపాటు ఎగురుతోంది, ఇంకొకవేపు ఎవతో పసుపుపచ్చ చీరది పరుగెత్తుతోంది...

"పడిపోదా? పరుగెత్తు... దాని వెనక ఎవడాడు దాని మొగుడా? నవ్వుతున్నడు... తూ... ఆరెరె... అబ్బబ్బ ఆరెరే... వాటేసుకున్నడు. నలిపేస్తున్నడు... చంపేస్తున్నడు... ఛ..ఛ"

ఆమె తన స్థనాల్ని తనే గట్టిగా పిసుక్కున్నది. కసిగా... వాళ్ళవేపు చూస్తోంది ఆసక్తిగా... వాళ్ళిద్దరు ఒకరి మీద ఒకరు పడిపోయిండ్రు. "అదిగో వాడి దుంపతెగ.. ఇంకా పొద్దన్నా క్రుంకలేదు... అది... దానికన్నా సిగ్గులేదు... అమ్మయ్యా... అది వాన్ని నెట్టేసింది... వాడు పడిపోయిండు. అది పరుగెత్తుతోంది... అలిసిపోయింది... దాని నెత్తిమీద కొంగలబారు.." పిట్టగోడమీద మోచేయి ఆనించి అరచేతితో గదుమపెట్టి ఆసక్తిగా చూస్తోంది. "తను అందరిని చూడగలుగుతున్నది. దూరం నుంచి తననెవరు చూడరే? తన గుండె తప్పళ్ళు ఎవ్వరూ వినరు... ఎవడు వినడు..." అనుకొంది.

వాడు గడ్డిమోపు దాని నెత్తిమీద కెత్తిండు... వాడు కూడా గడ్డిమోపు క్రిందికి చేరింది. వాళ్ళిద్దరి ముఖాలు గడ్డిమోపు క్రింద– "ముద్దు పెట్టుకుంటున్నాడా? ఛీ..ఛీ... వాడు దాన్నేంజేస్తే తనకెందుకు? ముద్దెలా ఉంటుంది? ఉంటుంది... పిట్టగోడను ముద్దు పెట్టుకుంది. సున్నం పెదిమలకంటింది... కారం.. కారం... ఇలాగే ఉంటుందా? తనెవరిని ముద్దు పెట్టుకోవాలి? అమ్మనా? ఛీపాడు... నాన్ననా? కంపు చుట్టకంపు. బ్రాందీ కంపు... కంపుకంపు... (బ్రాంది త్రాగుతే... ఛీ...ఛీ) తమ్ముని ముద్దు పెట్టుకోనా? మరదలు ముందో... దానికెంత వయసు నాకెంత వయసు నాకంటే పదేండ్లు చిన్నేమో? దాని సోకుగాలా? అది హాయిగా మొగున్ని వెంటేసుకొని జీపులో పట్నమంతా తిరుగుతోంది. తిరుగు... తిరుగు తనకు మొగుడు లేడుగదా! తను పట్నంలుంటే చెడిపోద్ది అడ ఉండకూడదు– సినీమాలు చూడకూడదు. చీకటింట్లో ఉండిపోవాలి" సుతారంగా మూతి సున్నలా చుట్టి ఆకాశంవేపు ఉమ్మింది. ఉమ్మి ముఖంమీద చినుకుల్లా పడ్డది. కొంగుతో తుడుచుకొంది.

ఆమె మనసులో ఏదో మంట– ఏదో అవ్యక్తమైన నరాల పొంగు పచారు చేస్తోంది... చేస్తూ చేస్తూ ఆగింది. ఆగి చీర చూసుకొంది... కడుపును పిసుక్కొంది... చీరను ఎత్తి చంపలకు రాసుకొంది మెత్తగా... లోపలి లంగాను చూసి నవ్వుకొంది... లంగా లేపింది... "ఛీ... ఛీ... పాడు... పాడు పాడు... పిచ్చిదానిలా అసహ్యంగా ముఖం పెట్టి చీరకుచ్చెల్లు సరిచేసుకొని అటూ యిటూ పచారు చేయసాగింది... ఆమెను ఆ క్షణంలో చూస్తే తప్పకుండా పిచ్చి పట్టిందనుకుంటారు... ఆమెకు పిచ్చి అవునో కాదో కాని... రోజల్లా గదిలో రేడియో ముందు కూర్చుండి విసిగిపోయి సాయంత్రం పూట బంగళా ఎక్కి ఇలాగే రోజు పచార్లు చేస్తుంటుంది... ప్రతిరోజు ఇలాగే కాదన్నా ఆలోచిస్తు ఉంటుంది... ఇవాలా మరీ ఇదిగా పచారు చేస్తోంది...

ఆలోచనలు ఆగిపోవు... నిరంతరం సాగుతుంటాయి... అన్నీ ఉండి స్వేచ్ఛ లేకపోవడం భయంకరమైనది. స్వేచ్ఛ ఏ చిన్న రంధ్రంకోసమైనా– ఏ చిన్న ఆసరాకోసమైనా వెతుకుతూ ఉంటుంది... ఆ వెతుకులాట క్రమబద్ధమైనది కాదు... అలాంటి స్థితిలో ఎవరి మనసైనా ఎలా

కన్నెపిల్ల మనసు అద్దం లాటిది. అందులో తాళి కట్టేవాడి బొమ్మ పడగానే అది పటంగా మారి పోతుంది.

—ముత్యాల ముగ్గు

ఉంటుందో? అలాగే ఆమె మనసు నానా విధాలుగా ఆలోచిస్తున్నది.

కాకులు కలివిడిగా అలజడిగా అరుస్తున్నాయి. పిట్టల కోరస్‌గా అల్లరి చేస్తున్నాయి.

ఆమెకు ఎన్నెన్నో కన్పడుతున్నాయి, ఏవేవో విన్పడుతున్నాయి.

చితికిన చెంపల మాసిన గడ్డపు ముసలోడు తలవంచడం తప్ప ఎత్తడం తెలియని ముసలోడు తలెత్తి... తండ్రిని నిలదీసి అడుగుతే... ఆ కోలకళ్ళలో తెగింపు (ఎట్లా వచ్చిందబ్బా!) ఇదివరకు ఎవని కండ్లల్లో కనపడని ధీమా? (పాలేరోడెవడు కూడా తనవేపు చూడడానికే భయ పడ్తరే... వాడు నాన్నకు కూడా...?) ఎప్పుడో పండుక్కు గోదారికి స్నానానికెళితే... (ఎంత బాగుంది గోదారి) ఇసుక మీద దొర్లి... ఇసుక తెల్లగా గరుకుగా, నల్లగా... తెల్లగా... నల్లగా... లంగానిండా... జాకెట్టు నిండా ఇసుకే... ఇసుకే ఇసుక... తన కప్పడేన్నేండ్లబ్బా! చేను కోతలకాడికి తమ్ముని జీపులో వెళితే తేనెంత నల్లగా... పెళ్ళలు కరుకుగా... జొన్న కంకులు ఒంటికి తాకితే... చెప్ప తెగి జొన్నకర్రల కుప్పమీద (కుప్పేనా?) కూలబడితే... జొన్న ఆకులు గీరుకుపోతే ఎంత బాధ? దండలకు తాయెత్తులు కట్టుకున్న కత్తిలాంటి మీసాల పాలేరోడు దోసకాయలు తెచ్చిండు... జొను తెచ్చిచ్చిండు... అటుకులు కూడా తెచ్చిండు. జొను వాడే తెచ్చిండు... జొను తను దోసకాయ కసపిస నమిలి లింటే తమ్ముడు ఉరిమి చూసిండు... దొర్సానోలే తినాలెగాని... కూలిదానోలె తినొద్దన్నడు... "నేను కూలిదాన్నా?" ఏడిచింది కదూ! ఫిబ్రవరి రాత్రుల్లో గాలి రివ్వున వీస్తూంటే ఒంటరిగా కుర్చీలో ముడుచుకొని పడుకొని, ఎన్నెన్ని విన్నది? చింతచెట్టు ఆకుల శబ్దం ఎంత బాగుంటుంది ఆ గాలికి? తెల్లారు సమయంలో నల్లపిట్ల కూత ఎంత బావుంటుంది... జనవరిలో సూర్యోదయం ఎంత బాగుంటుంది... పచ్చగడ్డి మీద మంచులో పరుగెత్తితే బావుంటుంది కదూ! బలే బావుంటుంది.

పిట్ట గోడకానుకొని బజార్లోకి చూసింది... అలాగే ఆలోచిస్తూ...

ఎవతో నడ్డిముక్క అమ్మాయి పాతగుడ్డ చుట్టుకొని– ఎర్రటి తొడలు కన్పిస్తుండగా వెలుతున్నది... దాని స్థలానలను దాచుకోవడం లేదు ఛీపాడు ఓనైనా లేదు... అయ్యో! జాకెట్టన్నా సరిగా లేదు... దానికి సిగ్గెట్లా లేదు పుష్పవతేంది. కాబోలు... అంటే ఏమిటి? లంగామీద ఎర్రటి మరక– తడి తడి కోరికలు అది అవేవి పట్టించుకోకుండా వెళ్ళిపోతోంది. తల సమురులేక ఎండిపోయిన రాగి వెంట్రుకల చుట్టలో చుట్ట (మొక్కి) ఛీ... దాని కనుల్లో ఏముందో చూడాలే... 'కన్నుల్లో కైపుంది నీ మీద నమసైంది రారా" చెత్తముండ పాట... దాని ముఖంమీద దుమ్ము తప్ప ఏముంటుంది? ఏమి ఉండదు... దాని చేతిలో కర్ర ఉన్నది– దాని ముందు ముసలోడి పెదిమల్లాగా ఊగుతున్న గొడ్ల మర్మావయాలు రొచ్చుతోకలు... ఆ పోరివెవడు చూస్తలేదు, ఎవడైనా చూసినా అది పట్టించుకోదు. కనీసం సరిగ గుడ్డ దానికెందుకె లేదు? లేకపోవడం దయనీయమే. అయ్యో పాపం దాని కడుపు చూడు ఎట్లా ఈడ్చుకపోతున్నదో? దానికి ఆకలి...చ్చొ...చ్చొ

గొప్పింటి జె.బి. (నాగభూషణం) : రేయ్ బట్లర్

బట్లర్ (పొట్టి ప్రసాద్) : సర్

జె.బి : ఆమ్లెట్ కాన్సిల్-నాలుగు పెసరట్లు వెయ్.

బ : బట్ సర్

జె.బి : ఏవిటది ?

బ : పిండిరుబ్బాలి

జె.బి : రుబ్బు

బ : పెసలు నానాలి

జె.బి : నాను.

—అందాలరాముడు

అన్నం గావాలేమో? ఎంచక్కా హాయిగా చెట్లు, పుట్టలు, తాళ్ళతోపు, చేలు, పొలాలు హాయిగా తిరుగుతుంది... ఆకలైతోంది? ఆకలి చంపుకు తింటుందా? నాకు ఆకలైనా పర్వాలేదు అలా తిరిగే వీలుంటే... ఆకలేస్తే ఏ దోసకాయో నమిలి నీళ్ళు త్రాగుతుంది. ఇదిగా ఉంటే ఎవన్నో కావలించుకుంటుంది. కావలించుకొని ఆ మురికి గుడ్డ తొలిగిస్తుంది... ఛ..ఛ... కాని ఏం చేస్తుంది? (ముండవు, రండవు, దొర్సానివి కావు.. ఈ ఆలోచనలు పాడు పాడు...)

మరి నేనో జారిపోయే గుడ్డలో, ఈపాడు చీరల్లో, బిగుతు జాకెట్లు, వాటికింద చెమట బాడీలేసుకొని లోపల లంగా. తొడుక్కొని గాలి కూడా ఒంటిని తాకకుండా సూర్యుడన్నా ఒల్లు తడమకుండా కోరికలతో కాలిపోయి విసిగిపోయి, అరిగిపోయి రాత్రి క్రూరంగా దగాపడి లంగా తడెక్కి కలలు నీరసపడి నిలువుటద్దంలో బొటిమల ముఖం కరుకుగా, ఎవడూ ముద్దాడని ముఖం పాడుముఖం... ఆ మొఖం ప్రక్కనే చిన్నప్పడు బడిలో ఎవడో బీద పోరగాడు దొర్సానని భయపడకుండా జామిచెట్లు కిందికి ఒంటేలుకు వెలితే... ఇంకా... చీ స్తనాలు నొక్కి, కావలించకొని పరికిని ఎత్తిన రంగుపోరగాడు... అస్పష్టంగా మసక మసకగా కన్పించినట్టే కన్పించి మాయమైతడు.

అప్పడు తనెందుకు పంతులుకు చెప్పలేదో ఇప్పటికీ అర్థంకాదు... అలా చెప్తితే చచ్చేవాడే- కాని వాడూ మరలా కనిపిస్తే బావుండు ఎవల కొడుకో? ఏడ బోయిండో? వానికెందుకంత ఇదో? వాడు పాపం మళ్ళా భయంకొద్ది బడిముఖం చూల్లే... ఈపాటికి వాడు వయసోడై పోవచ్చు... వయిసోడేం ఖర్మ... ఎంతమందిని పుట్టించిండో?...

తను జీవించడం మెందుకు? ఈ పిట్టగోడ దూకుతే ధాం... ధాం... ధాం... తలబద్దలైపోతుంది... నేనెందుకు చావాలి? ఏం తప్ప చేశాను చావడానికి? తప్పంటే ఏమిటి? ఎందుకు బ్రతకాలి? చావాలి... బ్రతకాలి... బలే విషమ పరిస్థితి వరన్నము (సాంభారేను) గడ్డ పెరుగు, కోడికూర, మెత్తటి పరుపు తలదిండ్లుకి... నన్ను నిలువునా నరుకుతూ మళ్ళీ అతికించే ఒంటరితనం... తనొంటరిది కాకపోతే? తనకెవరున్నారు నిజానికి? తల్లి ఉన్నది.. . కాని లేనట్టే, తండ్రి ఉన్నాడు- అసలే లేనట్టు... వాడే వాడే ద్రోహి... తమ్ముడున్నాడు... వాడికీ పెళ్ళాం ఉన్నది. నౌకర్లున్నారు.... నాకేమొద్దు... ఎవరు కావాలి? మొగుడు... మొగుడు ముండాకొడుకుంటే ఈల్లంతా నాకేమొద్దు... వీల్లందిరితో తనెందుకు కలివిడిగా కలిసి తిరుగుతుంది? అందరూ ద్రోహులు, మోసగాళ్ళు- నన్ను మోసంచేసి నాకాళ్ళకు కళ్లకు కనపడని బంధాలేసి వాళ్ళు మాత్రం హాయిగా కులుకుతున్నారు. అంతా దగా మోసం... మోసం దగా (రెండూ ఒకటే...) చీరెల మీద డిజైను కుట్టి కుట్టి విసుగొచ్చి సూచి విరిచేసి ఒళ్లిరుసుకుంటే- ఎప్పటిదో దృశ్యం... ఛీ పాడు... పనిమనిషిని మొగుడు సామాన్ల అర్రలో- సిగ్గు లేకుండా... ఎంత భయపడ్డరు... గజగజ వణికిపోయింది లంజ... (వెధవాలోచనలు, వెధవన్నర ఆలోచనలు...) డొక్కు రేడియోలో ముసలి ముండలు గుడ్డలిప్పేసుకొని తయారున్నం కాసుకో మన్నట్టు పాడుతుంటారు. అవి పరమరోతగా పచ్చిగా ఉన్నా వినాలి కాని నాన్న గుడ్లు మిటకరించి ఘీంకరించి ఆ తరువాత మొరుగుతడు. అమ్మకు నిజంగా బుద్ధిలేదు. ఎల్లా నాన్నను ఎలా పెళ్ళి చేసుకొందో పాపం చ్చచ్చా...? నాన్నే అమ్మను చేసుకున్నడు. అమ్మ నెవడడిగిందు? అమ్మ... అమ్మ ఏమనదు... జాలిగా చూస్తుంది. అట్ల చూస్తేనే నాకు ఒళ్లు మండిపోద్ది... అలా చూస్తుంటే ఉరేసుకు చావాలనిపిస్తుంది... అమ్మ రేడియో కట్టేస్తుంది... రాజీ బేరం... రేడియోనెప్పడో పగిలేసి- ముక్కలు ముక్కలు చేస్తా... కాని అది లేకుంటే నాగుండె కొట్టుకో వడం నేనే వినాలి... రైల్లు పరుగెత్తుతుంటాయి. ధన్ ధన్ దనాదన్...

చెక్‌పక్ చెక్‌పక్ పక్ పకాపక్... చెక్‌పక్.. నేనెప్పడో పరదాలన్నిటికీ నిప్పంటించి బయట కురుకుతూ... ఫలాని దేశముక్ దొరవారి కూతురు లేచిపోయిందోహో... రండి చూడిండి... రెక్కలు వస్తే బావుండు... లేచిపోవడమంటేమిటి? నాబొంద... బొందగాదురా బొనగిరిగట్టు- గట్టుకాదురా చీపురుకట్ట... నాన్న విషయం దాగి "ధాం"మ్మని చస్తదు చావనీయ్... (పీడాపోతుంది...) తమ్ముడు తాగుడెక్కువ చేస్తడు... చేయనీయ్... అమ్మేం చేస్తుందో? ఏడుస్తుంది... ఏడ్వనియ్... వీళ్ళంతా ఎవరి కోసం బ్రతుకుతున్నారు... నాన్న డబ్బుకోసం... దొరతనం కోసం... అమ్మ నాన్న కోసం ఛ...ఛ ఎవరి కోసం కాదు. తమ్ముడు తాగుడు కోసం- వాని పెళ్ళాం... చీరెల కోసం... షికార్ల కోసం... మరినేనో? నేనెవరి కోసం బ్రుతుకుతున్నానోంటా? ఒరేయ్- నాన్న... ఒసేయ్- అమ్మా... ఓరి- తమ్ముడా! నేనెవరి కోసమర్రా బ్రతికేది?... ఎవరి కోసమో

పాల్గాట్ మాధవన్ (చంద్రమోహన్) :

"నీవు లేక నేను లేను
నేను లేక నీవు లేవు
మనము లేక ప్రేమ లేదు
ప్రేమ లేక మనములేము"

గోపీ! ఇదిలే ఒక పెద్ద సందేహండా...నీవు లేక
నేను లేను ప్రేమలేదు, మనము లేదు అని కదా పాట?
అప్పా-ఎవరూ లేకపోతే పాట ఎప్పిడి ?
ఎవరు పాడతాయి ?

—రాధాకల్యాణం

నేనెందుకు బ్రతుకుతా? నాకోసం నేనే... అమ్మ రోజు మల్లెపూలు సిగలో పెట్టుకొని సాయంత్రం తయారై బుద్ధిలేకుండా కూర్చుంటుంది వక్కలు నములుతూ... ఎంత రాత్రి వరకు మేల్కొని ఎదురు చూస్తుందో? నలాన్న రాత్రి ఇంగ్లీషు మాటలాలడతడు. అమ్మను పచ్చిగా తిడతడు గ్లాసులు, పీసాలిసిరేస్తడు. ఎవతినో తీస్కచ్చి చీరెలు రయికెలు చింపేసి నానా హంగామా చేస్తడ(ట) అదో అల్లర(ట) నాన్నకు బుద్ధిలేదు. అమ్మకు ధైర్యం లేదు. ఊళ్లోని లంజెలకు తెగువ లేదు. నాకు ఇంకా సిగ్గులేదు. తమ్మునికి శరంలేదు. ముప్పయేండ్ల అక్క ఇంట్లో మురిగిపోయి వాసన కొడుతున్నదన్న జ్ఞానమన్నా లేదు. ఎందుకుంటుంది? వాడు లక్షల కట్నం తీస్కొని పట్నంలో ఏదో బిజినెస్సు పెట్టుకున్నాడు. జీపు కొనుక్కొని పట్నంలో కుషీ చేస్తున్నడు... ఎవనికెవడు? ఎవని సుఖం వాడిది? ఎవరి కెవరు ఈ లోకంలో... ఎవరిని అడగక... మా నహీ... బాప్ నహీ- కోఈ నహీ... నహి నహీ మైనహీ దేక్‌సక్తతుఝేరోతేహుయే... జాడించి దవడ మీది నుంచి గుద్దుతే తెలుస్తుంది... తమ్మునికేం తక్కువ పట్టుపరువు లాంటి పెళ్ళాం... నేను, అక్క లంజను... ఆమెకు ఉవ్వెత్తున దుఃఖం ముంచుకు వస్తోంది.

"లంజ... లంజ ఆలోచనలు చేస్తూ... లంజ... ఎంత గమ్మత్తైన పదం లంజ... లంజ" ఏడ్పును ధిక్కరించాలనే ఉద్దేశంతో పెద్దగా నవ్వింది.

ముప్పయ్యేల్లు లంజను కాలేను... మొగుడు లంజకొడుకును కొనాలంటే లక్షన్నర కట్నం కావాలి. వాడు ముప్పయ్యేండ్లుండి పెళ్ళికానివాడై ఉండాలి. ఎవడుంటడు? ముప్పయేండ్లు? నా కోసం కాసుక కూర్చున్నవాడెవడు? అలా ఉన్నవానికి ఏటికెడ్లు పాటికబర్లు లంజలు- దొరతనం- బంగళ- పొలాలుండాలె- ఆడు దేబుక్కు ఖాందానివాడై ఉండాలె- అంతటివాడు దొరకాలంటే... అంటే... నేను పుష్పవతినైన కాన్నుంచి నాన్న లంజకొడుకు అలాంటివాడి కోసం వెతుకుతూనే ఉన్నాడు. అంత కట్నం నాన్న యియ్యడు. తక్కువ ఆ లంజకొడుకులు తీసుకోరు... ఈ లంజను చేసుకోరు. అంతకంటే తక్కువ రకం వానికిచ్చి పెళ్లిచేయరు ముసలి ఖాందాని.. తోలు ముడుతలు పడిపోతోంది... ముసలి దాన్నయి ఈ గడీలల్లోనే క్రుంగి కృశించిపోతాను. చావనివ్వరు... బ్రతకలేను. మొగున్ని చేయరు, నేను లేచిపోను.

గట్టిగా గడి దద్దరిల్లేంత గట్టిగా ఏడవాలనుకుంది ఆమె కాని ఎందుచేతో ఏడవలేకపోయింది. ఆమె హఠాత్తుగా చుట్టూ చూసింది. ఆమె చుట్టంతా చీకటి.

"దొర్సాని... గీడున్నారా బాంచెన్? నేను మీ కోసం పరెషానయి తిర్గుతున్న" పనిమనిషి ఆమెను చీకట్లో చూసి ఆమె దగ్గరకొచ్చింది.

"లంజె పో... నన్నేడవనియ్యి... ఇక్కడి క్యాడ నాకడ్డమొస్తరా?" ఆమె అరిచింది...

"ఏంది దొర్సాని గట్లంటరు?" ఆశ్చర్యంగా పనిమనిషి.

ఆమె పనిమనిషి దవడ అదరిపోయేలాగా కొట్టింది... పనిమనిషి ఏడ్వాలా! తనే ఏడ్చింది... అర్ధంగాని పనిమనిషి అలా చూస్తోంది ఆమెను. ఆమె ఏడుస్తూ గొణుగుతోంది పచ్చిగా...

"నీ బాంచెన్ భారతవ్వ దొర్సాని ఎందుకేడుత్తంద్రు ఊకోంద్రి" పనిమనిషి భయం భయంగా అంది...

ఆమె పేరు భారతి... ఏ భారతి? "పొగడరా నీ తల్లి భూమి భారతిని" అన్న కవిగారి 'భారతి' కాదు... మరెవరి భారతండీ... దొరబిడ్డ భారతి.

అలాంటి భారతి కొంగు నోటికడ్డం పెట్టుకొని కళ్ళనీళ్లు ధారాపాతంగా కారుచుండగా- మేడమీది నుండి ఇంట్లోకి పరుగెత్తింది... ఎదురొచ్చిన అమ్మను కౌగలించుకొని ఏడ్చింది. బిడ్డకేమయ్యిందో తెలియక తల్లి తల్లడిల్లిపోయింది. ఆ రాత్రంతా భారతి ఏడుస్తూనే ఉంది. పట్టుదిండ్ల మధ్య తల పెట్టుకొని వెక్కి వెక్కి కుమిలి కుమిలి ఏడ్చింది భారతి...

తల్లి గదిలో తల్లి- తండ్రి గదిలో దౌర్భాగ్యురాలైన ఓ పల్లె స్త్రీ తండ్రి నిద్రించారు.

తెల్లవారింది...

భారతి గదిలో భారతి లేదు...

అన్ని తలుపులు, ఎత్తైన గోడలు, పరదాలుండగా భారతి ఏలా వెళ్లిపోయింది...? తండ్రికి సమఝ్ కాలేదు. తల్లికి అర్ధమై కానట్టే ఉన్నది. పట్నంలోని తమ్ముడు పెండ్లాం ముందు కారాలు మిరియాలు నూరిండు... దొరలిద్దరు భారతి కోసం వెతక సాగింద్రు...

ఇంతకూ భారతి ఎటుపోయింది? పంజరం నుండి తుర్రుమన్న చిలుక ఎటు వెళుతుంది? చిలకా... చిలకా నువ్వెటు వెళ్ళావు?... 'భారతీ' తల్లి నువ్వెటుపోయావు! భారతీ... ఏడచచ్చావే? మాట మాత్రమైన నాతో చెప్పొద్దా తల్లీ! భారతీ... భారతీ... అనుకున్నారు తల్లీ తండ్రి, తమ్ముడు, మరదలు ఏమనుకున్నదో?

ఆ శాశ్వత బందిఖానా నుండి బయటపడ్డ తర్వాత భారతి ఎక్కడైనా స్వేచ్ఛగా బ్రతుకుతుంది. బ్రతకనేర్చుకుంది... ఆ కథంతా మనకవసరం కూడా.

రామం (అక్కినేని): ఊరుకోరా—ఎదో పెద్దముండావాడు.
అప్పారావు (రాజుబాబు): అయన పెద్దముండావాడైతే నేను చిన్నముండావాణ్ణి—

—అందాలరాముడు

రాము డేమన్నాడోయ్ సీతారాము డేమన్నాడోయ్
నేడు రాజులంతా మంత్రులయితె మెచ్చుకున్నాడోయ్
కొందరు మంత్రులు మా రాజులైతె నొచ్చుకున్నాడోయ్—

(అరుద్ర)—అందాలరాముడు